



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 23 ఆగష్టు 2025


## అర్ధరాత్రి హడలెత్తిస్తున్న

# దొంగలు...

అన్నారం గ్రామంలో సాంట్రో కారు ఎత్తుకెళ్లిన దొంగల బృందం...
వరస చోరీలతో... ప్రజల్లో బయందోళనలు...
సీసీ కెమెరాల్లో రికార్డ్ అయిన వాహన దొంగలు...
పోలీసులకు సవాలు... విసురుతున్న దొంగల ముఠా...





**గుమ్మడిదల మేజర్ న్యూస్**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామంలో, అర్ధరాత్రి, దొంగలు హల్చల్ చేస్తున్నారు.ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనాల పై దొంగల కన్ను పడింది. అర్ధరాత్రి, అయ్యిందంటే చాలు, ఇళ్ళముందు ఉన్న, వాహనాలు ఇతర వస్తువులు, దొంగల బృందం ,మాయం చేస్తున్నారు.ఇంటి యజమానులు, ,

### సంగారెడ్డి మున్సిపాలిటీకి మంజీరా నీటి

# సరఫరాపై రివ్యూ సమావేశం



**సంగారెడ్డి కలెక్టరేట్, ఆగస్టు 22:మేజర్ న్యూస్.**

సంగారెడ్డి మున్సిపాలిటీకి మంజీరా నీటి సరఫరా అంశంపై శుక్రవారం కలెక్టరేట్ ఛాంబర్లో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మున్సిపల్ మరియు పబ్లిక్ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు.సమావేశంలో మాట్లాడిన జగ్గారెడ్డి, "మిషన్ భగీరథ ద్వారా వస్తున్న నీరు సరిగా ఫిల్టర్ కాకపోవడం, వాసనతో కూడిన నీరు ప్రజలకు సరఫరా అవుతోంది. అందువల్ల ఫిల్టర్ బెడ్ నిర్వహణను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించాలి" అని కలెక్టర్ను కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిచే ముందు సంగారెడ్డిలో నల్లా గుంతల నుండి నీళ్లు వాడే పరిస్థితి ఉండేదని, 2004లో తన హయాంలోనే

మిగతా 2 లో..

### అభివృద్ధి దశగా పనుల జాతర



8లో..

## శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి.

పర్యావరణహిత విగ్రహాలనే ప్రతిష్ఠించాలి...
జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

2 లో..

### హైవే పక్కన చెత్త కుప్పలు

# తొలగింపు

### సూర్య కథనానికి స్పందన

2 లో..

## మహిళా డిగ్రీ కళాశాలకు

# నూతన హంగులు

**సంగారెడ్డి, ఆగస్టు 22:మేజర్ న్యూస్.**

మునిపల్లి మండలంలోని బుదేరా గ్రామం కొత్త ఊపిరి పీల్చుకుంటోంది. సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభంకానున్నాయి. కళాశాలకు అవసరమైన అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ, మౌలిక వసతుల కల్పన కోసం రూ.2.63 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ స్వయంగా బుదేరాకు చేరుకొని శంకుస్థాపన చేశారు. విద్యార్థినులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకోవాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.తర్వాత మంత్రి మండలంలోని మునిపల్లి ఎక్స్ రోడ్డు నుండి ఖమ్మంపల్లి వరకు బిటి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



మిగతా 2 లో..

### మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణకే రోల్ మోడల్ గా మారుస్తా

### మంత్రి దామోదర్ రాజనర్సింహ



# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి.




**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతవాతావరణంలో,మతసామరస్యానికి ప్రతీకగానిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ల ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలు సహృద్భావ వాతావరణంలో జరగాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటించి జిల్లా ప్రతిష్ట పెంచేలా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.గణేష్ మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల కారణంగా విద్యుదాఘాతం బారిన పడకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాలకు విద్యుత్ కనెక్షన్లు తప్పనిసరిగా ట్రాన్స్‌కో సిబ్బందిచే పొందాలని, షార్ట్ సర్క్యూట్‌లను నివారించే పరికరాలు అమర్చుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం లేకుండా మండపాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.కలెక్టర్ ప్రత్యేకంగా పేర్కొంటూ,పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టితో చేసిన విగ్రహాలనే వినియోగించాలని, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు.వినాయక నిమజ్జన కార్యక్రమాల రోజుల్లో జిల్లా అధికారులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండి విధుల్లో జాగ్రత్తగా పాల్గొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సరిపడా క్రేన్లు, గజ ఈతగాళ్లు, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, లైటింగ్, పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రతి మండప నిర్వాహకులు కూడా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డీజే సౌండ్లను నిషేధించామని, భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్ఓ పద్మజ రాణి, మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణకే రోల్ మోడల్ గా మారుస్తా: మంత్రి దామోదర్ రాజనర్సింహ

## కలెక్టర్ పి.ప్రావీణ్య తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

ఆరు నెలలలో బుదేరా లోని సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలను తెలంగాణ రాష్ట్రంలో రోల్ మోడల్ గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య తో కలిసి అందోల్ నియోజకవర్గ పరిధిలోని మండలంలో ని వివిధ గ్రామాలలో రూ.70 కోట్ల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి దామోదర్ రాజనర్సింహ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుదేరా సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... బుదేరా కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలను మెరుగుపరిచి రానున్న ఆరు నెలల్లో కళాశాలను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కళాశాలలకు రోల్ మోడల్ గా మార్చేలా కృషి చేయనున్నట్లు తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థులకు భద్రత కల్పించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించనున్నట్లు అధునాతన సౌకర్యాలతో కూడిన ల్యాబ్ లు, డిజిటల్ తరగతి గదులు, మెరుగైన ఫర్నిచర్, లైబ్రరీ ఏర్పాటు చేయనున్నట్లు విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు కళాశాలలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండలంలోని కళాశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. పాఠశాలలో మౌలిక వసతుల మెరుగుకు కృషి చేయునట్లు తెలిపారు.

గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను మంత్రి పపరిశీలించారు.వెంటనే భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. మునిపల్లి మండలం అల్లాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సంక్షేమ పథకాలు అమలుపై సమీక్ష జరిపి గ్రామస్తులతో మాట్లాడారుసింగూర్ ప్రాజెక్టును టూరిస్ట్ హబ్ గా మారుస్తా: మంత్రి దామోదర్ రాజనర్సింహ.త్వరలో సింగూరు ప్రాజెక్ట్ ను టూరిస్ట్ హబ్ గా మార్చనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. మునిపల్లి మండలంలోని గార్లపల్లి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభించిన తర్వాత జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. బుదేరా నుండి సీరూరు వరకు సింగూరు బ్యాక్ వాటర్ వెంట రెండు లైన్ల రోడ్డు ఏర్పాటు కోసం రూ. 60 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా గార్లపల్లిలో హై లెవెల్ వంతెన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ రోడ్డుతో సింగూరు ప్రాజెక్టు వెనుక భాగంలోని రాయికోడ్ మునిపల్లి మండలాలలో గ్రామాలు అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు కు 100 కిలోమీటర్ల లోపు ఉన్న పెద్ద ప్రాజెక్టు సింగూరు ప్రాజెక్టు అన్నారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హబ్ గా మార్చడానికి కృషి చేయనున్నట్లు తెలిపారు సింగూరు ప్రాజెక్టు మధ్యలో రామచంద్రాపురం శివారులో నీట మునుగకుండా ఉన్న 15 ఎకరాల విస్తీర్ణం లోని భూమిలో రిసార్ట్ హొటలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో సింగూరు బ్యాక్ వాటర్ వెంట గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు ఆధ్వర్యంలో రిసార్ట్లో ఏర్పాటు కానున్నట్లు తెలిపారు. హైదరాబాదు నుండి సింగూరు ప్రాజెక్టు చూడడానికి వచ్చే టూరిస్టులు సింగూరు ప్రాజెక్టును చూసి పడవలలో రామచంద్రపురం రిసార్ట్ కు వచ్చి మధ్యాహ్నం భోజనం చేసుకొని రాత్రి సింగూరు బ్యాక్ వాటర్ వెంట వెలిసే రిసార్ట్లలో విశ్రాంతి తీసుకునేలా టూరిస్టు హబ్ ను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బుదేరా సిరూరు రోడ్డు ఏర్పాటుతోపాటు సింగీతం నుండి కోడూరు వరకు రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు ఈ రెండు రోడ్ల నిర్మాణంతో సింగూరు బ్యాక్ వాటర్ గ్రామాలకు మెరుగైన రోడ్డు రవాణా సౌకర్యాలు కలగడంతో పాటు ఈ ప్రాంతం టూరిస్ట్ హబ్ గా మారనున్నట్లు మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.



# అర్ధరాత్రి హడలెత్తిస్తున్న దొంగలు...

(మొదటి పేజీ తరువాయి..)

ఉదయం లేచి చూసేసరికి ఇంటి ముందున్న వాహనాలు మాయమవుతున్నవి అంట్టు,భయాందోళనకు గురవుతున్నారు.వరస దొంగతనాలతో ,అన్నారం అతలాకుతులం అవుతుంది. ప్రకృతి నివాసులో, అర్ధరాత్రి మూడు ఇళ్లల్లో ,దొంగలు విలువైన వస్తువులను, ఎత్తుకెళ్లిన ఘటన మరువకముందే, అన్నారం గ్రామంలో కుమ్మరి ఆంజనేయులు ఇంటి ముందు పార్కు చేసిన కారుని, అర్ధరాత్రి ముగ్గురు దొంగల ముఠా బైక్ పై వచ్చి అమాంతం ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాల్లో దొంగల కదలికలు రికార్డ్ అయ్యాయి,ఇంటి యజమాని కుమ్మరి ఆంజనేయులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిస్తామని తెలిపారు.అన్నారం గ్రామస్తులు మాట్లాడుతూ... రాత్రిపూట గస్తీ లేకపోవడమే, దొంగలకు అదనపు ధైర్యం, ఇళ్ళ ముందు పార్కు చేసిన, వాహనాలను, ఇళ్లకు తాళాలు వేసిన ఇళ్లను, టార్గెట్ చేస్తూ, ఇంటి యజమానులను, బహిందోళనకు గురి చేస్తున్నారు.వరస దొంగతనాలతో అన్నారం గ్రామస్తులంతా బహిందో ళనలకు, గురవుతున్నారు. తక్షణమే పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించి, దొంగల భరతం పట్టాలి, అని వేడుకుంటున్నారు, అన్నారం గ్రామస్తులు, కాలనీవాసులు

# సంగారెడ్డి మున్సిపాలిటీకి మంజీరా నీటి సరఫరాపై రివ్యూ సమావేశం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రతిపాదనపై స్పందించిన కలెక్టర్, ఫిల్టర్ బెడ్ నిర్వహణను ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించేందుకు అంగీకరించారు. అయితే, ఒక న్యాక్ ఇంజనీర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం టెండర్ పిలిచి, నెలవారీ చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.మున్సిపల్ అధికారులు, ఫిల్టర్ బెడ్‌లో పాత యంత్రాంగం ఉందని, కొత్త మెషినరీ కొనుగోలు అవసరమని వివరించారు. దీనిపై కలెక్టర్, మెషినరీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రాజంపేట నుండి హాస్టల్‌గడ్డ వరకు సీసీ రోడ్, ఫిల్టర్ బెడ్‌లో సీసీ రోడ్, రెస్ట్‌రూమ్ నిర్మాణానికి మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా రూ. 2 కోట్లు కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, రూ. 500 కోట్లతో మహబూబ్ సాగర్ బ్యూటిఫికేషన్ పనులు చేపడుతున్నామని, ఇందుకు ఆర్థిక అనుమతి వచ్చిందని, త్వరలో సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. సెప్టెంబర్ 2న ఎచ్ ఎం డి ఏ ఆధ్వర్యంలో మహబూబ్ సాగర్ అభివృద్ధి పనులపై రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.అదే విధంగా, సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్క్ అభివృద్ధి కోసం రూ. 3 కోట్లు తక్షణమే కేటాయించేందుకు మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ టీ.కే. శ్రీదేవి అంగీకరించారని జగ్గారెడ్డి తెలిపారు. “నా హయాంలోనే రాజీవ్ పార్క్ ఏర్పడింది. అప్పటి అనుభవాలను అధికారులతో పంచుకున్నాను” అని చెప్పారు.సెప్టెంబర్ 3న కలెక్టర్‌తో కలిసి రాజీవ్ పార్క్‌ను సందర్శించాలని నిర్ణయం తీసుకున్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలకు నూతన హంగులు


(మొదటి పేజీ తరువాయి..)

కిలోమీటర్ల ఈ రహదారి రూ.98 లక్షల వ్యయంతో నిర్మించబడనుంది. రహదారి పూర్తయితే గ్రామ ప్రజలకు రాకపోకలు సులభం కానున్నాయి.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి దామోదర్ రాజనరసింహ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గ్రంథాలయ చైర్మన్ అంజయ్య పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైవే పక్కన చెత్త కుప్పలు తొలగింపు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్కాపూర్ గ్రామ శివారులో నేషనల్ హైవే పక్కన చెత్తకుప్పలు పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం సూర్య దినపత్రికలో “నేషనల్ హైవే పక్కన చెత్త కుప్పలు” అనే శీర్షికతో కథనం వెలువడిన విషయం తెలిసిందే. ఆ కథనానికి స్పందించిన గ్రామపంచాయతీ కార్యదర్శి రఘువీర్ గౌడ్ తక్షణమే చర్యలు తీసుకుని రోడ్లకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ప్రజా సమస్యగా పత్రికలో ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సూర్య పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యపై వెంటనే స్పందించి చెత్తను తొలగించిన గ్రామపంచాయతీ అధికారుల పట్ల కృతజ్ఞతలు తెలిపారు.



# యూరియా కొరతపై భగ్గుమన్న బిఆర్ఎస్

- మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో యూరియా దుకాణాల ముందు ఆందోళన
- పదేళ్లుగా లేని కొరత ఇప్పుడెందుకు వస్తుందని ఆగ్రహం
- మంత్రులు తలోరకం ప్రకటనలు చేస్తూ, గందరగోళానికి గురి చేస్తున్నారని ఎద్దేవా



రామాయంపేట మేజిం న్యూస్

యూరియా కొరతతో రైతుల పడుతున్న ఇబ్బందులపై టీఆర్ఎస్ భగ్గుమన్నది. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రామాయంపేట యూరియా దుకాణాల ముందు, వందలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తలతో ఆందోళన చేపట్టారు. యూరియా కొరత, బ్లాక్ మార్కెటింగ్‌పై రైతులతో కలిసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అన్నదాత ఆగ్రో సేవా కేంద్రం వద్ద మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని పద్మాదేవేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగ్రో సేవా కేంద్రంతో పాటు, ఎరువుల దుకాణాల నిర్వాహకులు గంటమందు (పురుగుమందు) కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామంటూ రైతులను మోసం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. అధికారులు ఈ దందాపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. యూరియా కొరత లేదని ఒకరు, కేంద్ర ప్రభుత్వం వల్లే యూరియా కొరత ఏర్పడిందని మరొకరు, మంత్రులు పరస్పర ప్రకటనలు చేస్తూ, రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.రెండు రోజుల్లోగా యూరియా సమస్య పరిష్కరించకపోతే, రైతులతో కలిసి రహదారులు ముట్టడిస్తామని హెచ్చరించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు యూరియా కొరత లేకుండా చూశారని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు యూరియా కోసం కన్నీళ్లు పెట్టుకుంటున్నారని విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బాదే చంద్రం, మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ పోచమ్మ ఐలయ్య,బిఆర్ఎస్ నాయకులు బసనన్నపల్లి రాజు యాదవ్, ఉమామహేశ్వర్, ఎస్.కె అహ్మద్, బోయిని స్వామి, నరేందర్ రెడ్డి, సుభాష్ రాథోడ్ తో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

రామాయంపేట మేజర్ న్యూస్

ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నందిగామ గ్రామానికి చెందిన ఏండపల్లి స్వామి(40) గత రెండు సంవత్సరాల క్రితం 2 లక్షల హౌస్ లోన్ తీసుకుని అట్టి డబ్బులు చెల్లించే విషయంలో భార్యాభర్తలకు మనస్పర్థలు వచ్చి ఒక సంవత్సరం నుండి భార్య గీత తన పిల్లలతో రామయంపేటలో ఉండడంతో మనస్థాపం చెంది గురువారం రాత్రి ఇంట్లో ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్లు మృతుని భార్య గీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ పేర్కొన్నారు.

## ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి..

పాపన్నపేట మేజర్ న్యూస్:

మండలంలో గణేష్ ఉత్సవాలు, మిలాన్ ఉన్ నబీ వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వినాయక మండప నిర్వాహకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు. వేడుకల్లో అన్నీ వర్గాలు, మతాల ప్రజలు పరస్పర సహకారం, సోదర భావంతో వ్యవహరించుకోవాలని సూచించారు. నవరాత్రి వేడుకలకు పోలీసు శాఖ పకడ్బందీ బందోబస్తు చర్యలు చేపడుతుందని ఆయన పేర్కొన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్, స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్, ఇరువర్గాల మత పెద్దలు, ఆయా గ్రామాల్లోని మండపాల నిర్వాహకులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## 25న జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయండి.

చేర్యాల మేజర్ న్యూస్ ....

చేర్యాల:– చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీ సోమవారం రోజున జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయాలని చేర్యాల రూరల్ చేర్యాల టౌన్ కొమురవెల్లి మద్దూరు దూల్మిట్ట మండలాల జేఏసీ నాయకులు, కార్యకర్తలు,ప్రజల ను చేర్యాల రెవిన్యూ డివిజన్ జేఏసీ చైర్మన్ వకుళాభరణం నరసయ్య కోరారు. శుక్రవారం రోజున చేర్యాల పట్టణంలోని వాసవి గార్డెన్ లో జేఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నరసయ్య పంతులు మరియు జేఏసీ నాయకులు మాట్లాడుతూ చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలు చేసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఈనెల 5వ తేదీ నుండి 18వ తేదీ వరకు బైక్ ర్యాలీలు జయప్రదంగా నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం జరిగిందని అయినా ఏ మాత్రం స్పందన లేదన్నారు. చేర్యాల అభివృద్ధి కావాలంటే ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటిస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు దాటిన పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేర్యాల ప్రాంత ప్రజలు ప్రభుత్వ అవసరాల కోసం శాఖ కోదిక్కు, రాజకీయ అవసరాల కోసం మూడు జిల్లాలు తిరిగే పరిస్థితి ఏర్పడిందని చేర్యాల ప్రాంత ప్రజల ఇబ్బందులు పరిష్కారం కావాలంటే రెవిన్యూ డివిజన్ ప్రకటించడం ద్వారానే సాధ్యమవుతుందని వెంటనే ప్రభుత్వం చేర్యాల రెవిన్యూ డివిజన్ గా ప్రకటించి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున డివిజన్ సాధించేంతవరకు ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రెవిన్యూ డివిజన్ జేఏసీ లోని అన్ని భాగస్వామ్య పార్టీలు నాయకులు కార్యకర్తలు ప్రజా సంఘాలు వాణిజ్య వర్తక సంఘాలు ప్రజాసంఘాలు ఉద్యోగ కార్మిక యువజన సామాజిక సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని 25వ తేదీన దుద్దెడ క్రాస్ రోడ్డు వద్ద జరిగే రాజీవ్ రహదారి ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు అన్ని పార్టీల నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నా



## ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు ధర్నాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవు:



- జిల్లా ఎస్పీ శ్రీ.డి.శ్రీనివాస రావు

శుక్రవారం జిల్లా పోలీసు కార్యలయం లో జిల్లా ఎస్పీ శ్రీ. డి.శ్రీనివాస రావు ఐపీఎస్ మాట్లాడుతూ...మెదక్ జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉన్నందున్న పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండాకులాలకు, మతాలకు, వర్గాలకు వ్యతిరేకంగా ధర్నాలు, రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు,సభలు, సమావేశాలు ఇతర కార్యక్రమలు చేపడితే నాన్-బేలబుల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.మెదక్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికగా రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన (ఫేస్బుక్ ట్విట్టర్) ఇంస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు.

## యూరియాతో లింకు చేసి మందులు అమ్మ రాదు

పలు దుకాణాల యజమానులకు షోకాజ్ నోటీసు జారీ



జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల అనుసారం శుక్రవారం నాడు పలు ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ ఎరువుల నియంత్రణ చట్టం 1985 చట్టం ప్రకారం డీలర్లు ఎవరు యూరియాతో లింకు చేసి ఇతర మందులను రైతులకు బలవంతంగా అమ్మకూడదని ఆదేశించడం జరిగింది నిన్న జిల్లా ఉన్నతాధికారులకు అందిన ఫిర్యాదు మేరకు ఈరోజు మన రైతు బజార్, మన గ్రోమోర్ సెంటర్, అగ్రోస్ రైతు సేవ కేంద్ర నిర్వాహకులకు షోకాస్ నోటీసులు జారీ చేయడం జరిగింది మూడు రోజుల్లో వారి సమాధానం ఆధారంగా ఉన్నతాధికారులకు నివేదిక పంపి ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు రామయంపేట మండల వ్యాప్తంగా యూరియా 2500 మెట్రిక్ టన్ను ఈ సీజన్కు అవసరం కాగా ఇప్పటివరకు 1853 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు ఇవ్వడం జరిగింది ఇంకా కావాల్సిన 700 మెట్రిక్ టన్నుల యూరియా కోసం ఎప్పటికప్పుడు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపి వచ్చే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈరోజు రామయంపేట, ప్రగతి ధర్మారం, రాయలపూర్ గ్రామాల్లో సుమారుగా 55 టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగింది అన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు

### పోలీస్ కమీషనర్ అనురాధ



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులను పోలీస్ కమీషనర్ అనురాధ అభినందించారు.హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని పోతారం (ఎస్), గ్రామంలో ఎంట్రీ, ఎగ్జిట్, ముఖ్యమైన చౌరస్తాలలో నూతనంగా ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి తో కలిసి సిపి ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చునని తెలిపారు.నేరరహిత సమాజానికి సీసీ కెమెరాల పాత్ర కీలకమని అన్నారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని చెప్పారు.సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. నేరస్తుడు నేరం చెయ్యలేను అని చెప్పినా సీసీ కెమెరాలు చూపించినచో తను చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో కాలనీలలో గ్రామాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. ప్రజలు కూడా ఇంటి ఆవరణలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జియోట్యాగింగ్ ద్వారా సిద్దిపేట కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసే తర్వాత హైదరాబాద్ కమాండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా షాపుల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని ఒక కెమెరా రోడ్డు వైపు పెట్టుకోవాలని సూచించారు. వ్యాపారస్తులు ఎన్నో లక్షల డబ్బులు ఖర్చు పెట్టి షాపులు పెడతారు 20 నుండి 30 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగినా దొంగతనం జరిగిన నేరస్తులను పట్టుకోవడం సులభతరం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, గ్రామ విపిఓ సంపత్ కానిస్టేబుల్, బత్తిని సాయిలు మాజీ సర్పంచ్ పోతారం ఎస్,మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీటీసీ హరిబాబు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బొమ్మగాని రాజ్ కుమార్,కొండల్ రెడ్డి,కిరణ్ రెడ్డి గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన దండ్ల నవీన్ అనే యువకుడు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ శుక్రవారం బిజెపి నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మాట్లాడుతూ గత 22 రోజుల క్రితం రోడ్డు రోడ్డు ప్రమాదంలో గాయపడి గురువారం మృతి చెందినట్లు తెలిపారు. వారి కుటుంబానికి భారతీయ జనతా పార్టీ బీజేవైఎం ఎల్లప్పుడు అండగా ఉంటుందని సూచించారు. బిజెపి మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లు మేక మాధవి గోపాల్, ముస్త్యాల నర్సయ్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు యామ శ్రీకాంత్, వడ్డెర సంఘం మండల అధ్యక్షులు కొడిదేల రాజు, మేక సుధర్మ, కుక్కల కనకయ్య, పైస బాలకృష్ణ, కోడిదెల బాబు, బొల్లు కిట్టు, బండి శ్రీహరి, బొల్లు రాజు, బొంగోని రవి, అరుణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మంచినీటి డిస్పెన్సర్ అందించిన పూర్వ విద్యార్థులు

**మేజర్ న్యూస్, నంగునూర్:-**



సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు శుక్రవారం తాగునీటి డిస్పెన్సర్ తో పాటు పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలను అందించారు. 1984-85 విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు గత నెల 27వ తేదీన నలభై వసంతాల వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య నేర్పిన గురువులకు పాద పూజ నిర్వహించారు. తమకు చదువు చెప్పి చనిపోయిన గురువులతో పాటు, తమతో చదువుకుని మరణించిన విద్యార్థుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి జ్ఞాపకార్థం పాఠశాలకు 1984-85 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు మంచినీటి డిస్పెన్సర్ ను పాఠశాలకు తీసుకెళ్లి అందించారు. పాఠశాల గ్రంథాలయానికి ఆక్స్ ఫోర్డ్ అడ్వాన్స్డ్ డిక్షనరీ, శంకరనారాయణ డిక్షనరీలు, ఇంగ్లీష్, హిందీ, తెలుగు త్రిభాషా డిక్షనరీ, రెన్ అండ్ మార్టిన్ ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు, ఆర్ ఎస్ అగర్వాల్ వెర్బల్ నాన్ వెర్బల్ రీజనింగ్, ఆర్ ఎస్ అగర్వాల్ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ పుస్తకాలు, స్పెక్ట్రమ్ మోడర్న్ ఇండియన్ హిస్టరీ, తెలుగు అకాడమీ సైన్స్ అండ్ టెక్నాలజీ పుస్తకాలను శుక్రవారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ కు అందించారు.పూర్వ విద్యార్థులు కత్తుల లక్ష్మారెడ్డి, పాతూరి శ్రీనివాసరెడ్డి, వెంకయ్యగారి ధర్మారెడ్డి, గాడిపల్లి రవీందర్ రెడ్డి,బొజ్జ సత్యనారాయణ, యాంసాని వెంకట సురేశ్ కుమార్, దేవులపల్లి పరశు రాములు, దాసరి రాజయ్య, వలపురెడ్డి మల్లారెడ్డి, బూసిరెడ్డి నరోత్తమ రెడ్డి, కత్తుల మల్లారెడ్డి, పాలెపు నర్సింలు, తాళ్ళ శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, గిరి తిరుపతి, కన్యాలాల్, కొత్తపల్లి రవి, నగేశ్, అంబిక, వంశీకృష్ణ, రాంగోపాల్ రెడ్డి, రాజమౌళి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ ఏఈ వెంకయ్య సస్పెండ్

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న మేస్త్రి నుండి డబ్బులు డిమాండ్ చేసిన సిద్దిపేట రూరల్ మండల హౌసింగ్ ఏఈ కే. వెంకయ్యను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కే.హైమావతి ఉత్తర్వులు జారీ చేశారు. పూర్తి వివరాల్లోకి వెళితే సిద్దిపేట రూరల్ మండల హౌసింగ్ ఏఈ కే.వెంకయ్య వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్న మేస్త్రీ చింతల వెంకటయ్యను ఇండ్లను నిర్మించడానికి డబ్బులు డిమాండ్ చేశారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి రావడంతో ఆమె వెంటనే స్పందించి, జడ్పీ సీఈఓ రమేష్ ను ఎంక్వయిరీ అధికారిగా నియమించగా, ఆయన ఎంక్వయిరీ చేసి, డబ్బులు డిమాండ్ చేసింది వాస్తవమేనని, 50వేల రూపాయలు డిమాండ్ చేయగా, 5వేల రూపాయలను మేస్త్రీ చింతల వెంకటయ్య హౌసింగ్ ఏఈ కే.వెంకయ్యకు ఇచ్చినట్టు జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించారు. ఆ నివేదిక ఆధారంగా కలెక్టర్ వెంకయ్య ను సస్పెండ్ చేస్తూ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలి

### సిద్దిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్. శ్రీను

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడమే కాక వాటి నిర్మూలనలో కీలక పాత్ర పోషించాలని సిద్ధిపేట రూరల్ సిఐ శ్రీను అన్నారు. రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలోని యువతను డ్రగ్స్ నిర్మూలనలో కీలక పాత్ర పోషించే విధంగా ప్రోత్సహించేందుకు క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఇంట్లో భాగంగా నంగునూరు మండలం ముంద్రాయి గ్రామంలో టోర్నమెంటును సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాలపేట ఎస్ఐ వివేక్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీను మాట్లాడుతూ యువతరాన్ని డ్రగ్స్ కు దూరంగా, చెడు వ్యసనాలు వీడి ఆటలు, మన సంస్కృతి వైపు మళ్ళించడం కోసం ఈ టోర్నమెంటును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 24 క్రికెట్ టీములు, 10 వాలీబాల్ టీములు ఈ టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయని చెప్పారు. డ్రగ్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషిచేసి డ్రగ్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని యువతకు సూచించారు.సిద్దిపేట జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చే కార్యక్రమంలో యువకులది కీలక పాత్ర అన్నారు. డ్రగ్స్ వల్ల సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలను వివరించారు. యాంటి డ్రగ్ సోల్జర్ యాప్ ను పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ ఆర్ కోడ్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు.యువత డ్రగ్స్ తీసుకోవద్దని, ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1908 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు.డ్రగ్స్ సంబందించిన సమాచారాన్ని తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో నెంబర్ 8712671111 కు ఫోన్ ద్వారా తెలియజేయాలని కోరారు. సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులతో"నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతోపాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను" అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాజగోపాలపేట ఎస్ఐ వివేక్, వివిధ గ్రామాల క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది గ్రామాల యువకులు తదితరులు పాల్గొన్నారు.



# సమన్వయంతో విధులు నిర్వహించాలి

## పోలీస్ కమీషనర్ అనురాధ



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం రోజున పోలీస్ కమీషనర్ అనురాధ జిల్లా పరిధిలోని హుస్నాబాద్ పోలీస్ స్టేషన్, హుస్నాబాద్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు.పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. సిబ్బంది యొక్క కిట్ ఆర్టికల్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో హుస్నాబాద్ పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు.గ్రామాలలో పట్టణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐకి సూచించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిం చాలన్నారు.గ్రామాలకు కేటాయించిన వీపిఓలు గ్రామాలను తరచుగా సందర్శించి ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలని అన్నారు.వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బీపీఓలు సంబంధిత వినాయకుల నిమజ్జన కార్యక్రమము పూర్తయింతవరకు తరచుగా గ్రామాలను సందర్శించాలని తెలిపారు.ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు.ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలన్నారు.ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు.రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు.పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు.డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కోర్టు మానిటర్ ఎస్ఐ గంగరాజు, ఎస్బి ఎస్ఐ మహేష్, బెజ్జంకి ఎస్ఐ అభిలాష్, ఏఎస్ఐలు మణెమ్మ, సుధాకర్, నజీబ్,సీసీ నితిన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.......**




రైతుల శ్రమను తగ్గించుటకు , వ్యవసాయ యంత్రీకరణను ప్రోత్సహించుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యంత్రీకరణ ఉపమిషన్ పథకంను అమలు చేస్తోందని జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి శుక్రవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ పథకం కింద జిల్లా రైతులు తమ మండల వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద రోటోవేటర్లు, పవర్ స్ప్రేయర్లు , బ్రష్కట్టర్లు కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.2025%-%26 సంవత్సరానికి జిల్లాకు రూ.107.80 లక్షల బడ్జెట్ కేటాయించబడిందన్నారు.మహిళా రైతులకు 50% సబ్సిడీ,ఎస్.సి. ఎస్.టి. రైతులకు 50% సబ్సిడీ,ఇతర రైతులకు 40% సబ్సిడీ వర్తిస్తుందన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ మండల వ్యవసాయాధికారిని సంప్రదించి వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మండల వ్యాప్తంగా పనుల జాతర కార్యక్రమం....

**మద్దూర్ మేజర్ న్యూస్....**



మద్దూరు మండల కేంద్రం తో పాటు మండల వ్యాప్తంగా గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమాన్ని శుక్రవారం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఇంకుడు గుంతల నిర్మాణం పశువుల షెడ్డు పండ్ల తోటలు తదితర పనుల నిర్మాణం కోసం అధికారులు భూమి పూజ చేశారు. అనంతరం మల్టీపర్పస్ వర్కర్స్ కి 10 లక్షల ప్రమాద బీమా పత్రాలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, ఎంపీడీవో సోమిశెట్టి రామ్మోహన్, ఈసి పరుశరాములు, ఎంపీ ఓ గద్ద వెంకటేశ్వర్లు, పి ఆర్ ఏ ఈ గౌస్ మొయినుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

**మద్దూర్/దూళ్మిట్ట,మేజర్ న్యూస్...**



రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని ఉమ్మడి మద్దూరు మండల తాజా మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి అన్నారు. మండలంలోని జాలపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో రైతులు నిర్మించుకున్న పశువుల పాకల లబ్ధిదారులు చెట్కూరి కమలాకర్ యాదవ్, వెలిశాల సోమనర్సయ్య, బందారం సాగర్ గౌడ్ లకు మంజూరైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా మంజూరు చేసిన పశువులపాక, ఇంకుడు గుంతలు, పామ్ ఫండ్స్, కల్లాలు, అంగన్వాడి భవనాలు, సిసి రోడ్ తదితర పనులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ నా రోజు శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, అంగన్వాడి టీచర్ కంకంటి పద్మ, ఆశ వర్కర్ నాగులపల్లి మణెమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ గౌడ్, పోతన చక్రపాణి, రామకృష్ణారెడ్డి, తోర్ల కనకయ్య, యూత్ ప్రెసిడెంట్ నరేష్ యాదవ్, నసీర్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో పనుల జాతర

**మెదక్ మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర సందర్భంగా కుకునూరుపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకంలో మంజూరైన పనులను శుక్రవారం ఎంపీడీవో రాంప్రసాద్ ప్రారంభించారు.కుకునూరుపల్లి మేదినిపూర్ మంగోల్ గ్రామాల్లో నూతన ఇంకుడు గుంతలు అంగన్వాడి భవన నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అలాగే ప్రతి గ్రామంలో పారిశుద్ధ కార్మికులను శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఫ్యాక్స్ డైరెక్టర్ నరసింహచారి ఆదర్శ సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నేటి మహాధర్నాన్ని విజయవంతం చేయాలి....

**మద్దూరు/మేజర్ న్యూస్...**



విద్యారంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 23న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని (యుఎస్ పి సి) ఉపాధ్యాయ సంఘం నాయకులు చంద్రబాను చంద్రారెడ్డి నరసింహులు శుక్రవారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మద్దూరు మండలంలోని రేబర్తి పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఇంద్ర పార్క్ వద్ద చేపట్టిన మహా ధర్నాకు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు పిఆర్సిని వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. పెండింగ్ డిఎల్ లను చెల్లించాలని సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ సొంత జిల్లాలకు పంపించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని అన్నారు. ఉపాధ్యాయుల ఏకైకృత సర్వీస్ రూల్స్ ను రూపొందించి కాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యుఎస్ పి సి భాగస్వామ్య సంఘాల బాధ్యులు రఫత్, శిరీష, సంపత్ కుమార్, రవి, ప్రశాంత్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

**చేర్యాల మేజర్ న్యూస్**

చేర్యాల మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు కాంగ్రెస్ పాలన నుండి హైదరాబాద్ పరిరక్షణ కు " సేవ్ హైదరాబాద్" అనే కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా సచివాలయం ముట్టడి కార్యక్రమం కు వెళ్లకుండా ముందస్తు అరెస్ట్ చేసి, ఈ రోజు ఉదయం బిజెపి చేర్యాల రూరల్ అర్బన్ మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ , కర్క తిరుపతి రెడ్డి లను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లడం జరిగింది.



# రేపు జోగిపేట ఎమ్మార్పీఎస్ మహా సభ

## హాజరు కానున్న మందకృష్ణ మాదిగ

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల బుచ్చేంద్ర



**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న సంగారెడ్డి జిల్లా జోగిపేట లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల బుచ్చేంద్ర అన్నారు. శుక్రవారం నాడు మండలంలోని బుదేరా చౌరస్తాలో స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ లు నెరవేర్చలంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో చెప్పిన విధంగా పెన్షన్లు పెంచాలనే డిమాండ్ తో వచ్చే నెల 09 తారీకు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించబోయే భారీ బహిరంగ సభకు సన్నాహకంగా సభ ఆందోల్ నియోజకవర్గంలో లో ఈ నెల 24 న సన్నాహక సభ నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ సభ కు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జోగిపేటలో నిర్వహించే బహిరంగ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారని తెలిపారు. ఈ సభలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొనీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన విధంగా వృద్ధులు వితంతువులకు రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6వేలు, ఒంటరి మహిళలకు రూ. 4వేలు, కండరాల నరాల క్షీణత తో బాధ పడుతున్న వారికి రూ. 15000 వేల పెన్షన్ల ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జంగం నవీన్ మాదిగ, ఎర్రోళ్ల రమేష్ మాదిగ , నల్లోళ్ల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పశువులపాక నుతన నిర్మాణానికి మంజూరు పత్రాలు అందించిన కార్యదర్శి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



ఉపాధి హామీ పథకం, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వం చే మంజూరు అయిన పశువులపాక నిర్మాణ పత్రాలు పంచాయతీ కార్యదర్శి శివశంకర్ శుక్రవారంలబ్ధిదారులకు అందించారు. ఈయొక్క కార్యక్రమంలో కారోబార్ సత్యయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ యాదులు,కంప్యూటర్ ఆపరేటర్ సంజీవ్ కుమార్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ

**జిన్నారం మేజర్ న్యూస్:**



జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమ్మ గూడెం గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ఇంటికొక్క బోనం చొప్పున డప్పు చప్పుల నడుమ మహిళలు, యువతులు బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా పెద్దమ్మ గుడికి తరలి వెళ్లారు. పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించి మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బడెంపేట రాచన్న స్వామి దేవస్థానంలో మాస శివరాత్రి వేడుకలు

**కోహిర్, ఆగస్టు 22:మేజర్ న్యూస్.**
మాస శివరాత్రి సందర్భంగా బడెంపేటలోని రాచన్న స్వామి దేవస్థానంలో శివాభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం సలహాదారులు, సదాశివపేట లింగాయత్ సమాజం కార్యనిర్వాహక అధ్యక్షులు శివ శ్రీ అని శెట్టి జయప్రకాష్ దంపతులు పాల్గొన్నారు. దేవస్థానం అర్చకులు శివశ్రీ జగదీశ్వర్ స్వామి, జిల్లా జంగమ సమాజ నాయకులు అడివయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## ఎరువుల దుకాణాలపై అసిస్టెంట్ డైరెక్టర్ ఆకస్మిక తనిఖీ

**కంది, ఆగస్టు 22:మేజర్ న్యూస్.**
కంది మండలం కాశీపూర్‌లోని ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అనురాధ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ఈ సందర్భంగా దుకాణాల్లో ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు ఎరువులను ఎంఆర్పీ ధరలకే విక్రయించాలని దుకాణ దారులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ ఉక్కుపాదం



**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి సర్వేనెంబర్ 181 లో యదేచ్చగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ యంత్రాంగం చర్యలకు దిగింది. స్థానికుల ఫిర్యాదులతో తాసిల్దార్ దేవదాస్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ ప్రభుత్వ భూమిలో అక్రమంగా తవ్వకాలు జరిపి తీసిన పునాదులను జెసిబి సహాయంతో పూడ్చివేతలు చేశారు. అనుమతులకు విరుద్ధంగా ప్రభుత్వ భూముల్లో ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దని హెచ్చరించారు. లేనిపక్షంలో అక్రమ నిర్మాణాలు జరిపిన వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**జిన్నారం మేజర్ న్యూస్:**
గడ్డపోతారం మున్సిపాలిటీలో న్యూ ల్యాండ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ముఖ్యఅతిథిగా హాజరై పరిశ్రమ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఉద్దేశంతో న్యూ ల్యాండ్ ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. సాధారణ వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి 350 మందికి అద్దాలు పంపిణీ చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేసిన ఫౌండేషన్ను కొనియాడారు. నగరానికి చెందిన హెూలీ స్టిక్ వైద్య బృందం శిబిరంలో పాల్గొని రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ను అధికారులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు, డాక్టర్లు అడ్రైనోస్, వైద్య బృందం సిబ్బంది రోగులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం కోసం మెడికల్ అధికారికి మెమోరాండం అందించిన మండల ఆశ వర్కర్లు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండల వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశావర్కర్లు తమ సమస్యల పరిష్కారం, వేతనాల పెంపు,ఉద్యోగ భద్రత కల్పించాలని శుక్రవారం నాడు విధులు బహిష్కరించి సిఐటియు మండల కన్వీనర్ దశరథ్ ఆధ్వర్యంలోధర్నా చేసి మెడికల్ ఆఫిసర్ జ్యోతి కి మేమరాండం ఇవ్వడం జరిగింది,ఈ సందర్భంగా ఆశావర్కర్లు మాట్లాడుతూ వెంటనే సమస్యలు పరిష్క రించి, 18,000రూపాయల వేతనాలు ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,6 నెలల పీఆర్సీ ని వెంటనే విడుదల చేయాలని,పలు డిమాండ్లను వెంటనే అమలు చేయాలని లేని యెడల ఈ నెల 25వ తేదీన జిల్లాలో, సెప్టెంబర్ 1వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా విధులను బహిష్కరించి ధర్నా చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆశావర్కర్లు శశికళ, యాదమ్మ, జి.నాగమణి, లక్ష్మమ్మ,మరియమ్మ, కె.నాగమణి, మమత, ధనలక్ష్మి, ప్రభావతి,సంగీత, వీరామణి, స్వరూప, సునీత, గీత, అమృతమ్మ,హెచ్.స్వరూప,నాగమణి, పరిశోధన తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కంగ్టి మండల్ దామర్ గిద్దా గ్రామనికి చెందిన అంజవ్వ కి హాస్పిటల్ వైద్య ఖర్చుల కొరకు సీఎం సహాయ నిధి ద్వారా చెక్కు 27500 రూపాయలు మరియు 2వ చెక్కు 11000 లబ్ధిదారులకు శుక్రవారం అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సాధన సమితి అధ్యక్షులు జ్ఞానేశ్వర్ పాటిల్, మాజీ సర్పంచ్ విఠల్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారూ

## చిన్నచేల్మేడ గ్రామానికి రోడ్డు మంజూరి చేయాలి

**మునిపల్లి, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని చిన్న చేల్మేడ గ్రామం నుండి ఖమ్మం పల్లి గ్రామం వరకు, చిన్నచేల్మేడ గ్రామం నుండి పెద్ద చేల్మేడ గ్రామం వరకు బిటి రోడ్డు మంజూరీ చేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సిహా కు చిన్నచేల్మేడ గ్రామ తాజా మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్ వినతి పత్రం అందజేశారు. ఈ విషయం మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో వీరన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పనుల జాతర పనుల ప్రారంభోత్సవం



**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల పరిధిలోని రామ్ రెడ్డి పేట నాగ్ధర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర-2025 లో భాగంగా పనుల, పంటభివృద్ధి, భూసంరక్షణ,పర్యావరణ పరిరక్షణ,వ్యవసాయ క్షేత్రంనికి వెళ్లే రహదారులకు కలవట్లు క్యాటరీన్ షెడ్డులు బర్రెలా షెడ్డులు గోర్ల మేకల షెడ్డులు వంటి పనులలో భాగంగా శుక్రవారం రామ్ రెడ్డి పేట గ్రామంలో గ్రామ సచివాలయం ని నాగ్ధర్ గ్రామంలో పనుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న నారాయణాఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఉపాధి హామీ పథకం ద్వారా ఎక్కువగా పనితనం కనబరచిన మహిళలను ఎమ్మెల్యే సంజీవరెడ్డి కి శాలువాతో సన్మానించారు అలాగే ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మంజూరు అయిన కోళ్ల ఫార్మ్ ను ప్రారంభించరు మరియు గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమలకు శ%శీ%కుస్థాపన చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మండల ఎంపీడీవో సంగ్రామ్ గౌలి రాములు సెట్, మరియు గ్రామ పెద్దలు గ్రమా ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా సదాశివపేట మండలంలోని ముబారక్ పూర్ బి గ్రామంలో గ్రామ పంచాయతీ భవన శంకుస్థాపన కార్యక్రమం టి జీఐఐసి చైర్మన్ శ్రీమతి శ్రీ నిర్మల జయప్రకాశ్ రెడ్డి భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు సంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రఘు గౌడ్ , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దన్న , సంగారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బుచ్చి రాములు ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ప్రభు పంచాయతీ రాజ్ ఈఈ దీప్తి, ఎంపీడీవో, ఎంపీ ఓ , ఏఈపిఆర్ మిగతా అఫీషియల్స్, ముబారక్పూర్ నాయకులు రవి, ఆంజనేయులు మరియు మిగతా గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

## వట్టిపల్లి మండలంలో ఘనంగా ప్రారంభమైన పనుల జాతర 20 25.

**వట్పల్లి సూర్య మేజర్.**

వట్టిపల్లి మండలంలోని 22 గ్రామపంచాయతీలలో ప్రభుత్వ ఆదేశానుసారం ,శుక్రవారం పనుల జాతర కార్యక్రమం ప్రారంభించినారు .పశువుల పాకలు గొర్రెల, మేకల షెడ్లు, గ్రామాలలో రోడ్డు పనులు, చెక్ డ్యాం లుమొదలగు పనులు ఎంఎన్ఆర్ఈజీఎస్ క్రింద పనులు చేసుకోవచ్చని కార్యదర్శులు తెలియజేసినారు. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజయ్య. ఎంపిఓ కాజానసిరోద్దీన్ ఏపీవోశ్యామ్, టిఏ విజయ్ కుమార్, కార్యదర్శి విజయలక్ష్మి, ప్రజలు పాల్గొన్నారు.



## సంగారెడ్డి బైపాస్ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు.

**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

### జిల్లా కలెక్టర్ పట్టించుకోవడం లేదు. బుడగ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిత్తరి యాదయ్య ఆగ్రహం



సంగారెడ్డి పట్టణంలో బైపాస్ రోడ్ సమీపంలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని, వాటికి రాజకీయ నాయకుల అండదండ ఉందని బుడగ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిత్తరి యాదయ్య ఆరోపించారు.2005లో సంగారెడ్డి పట్టణంలోని సర్వే నెంబర్ 374లో, ఎం.పి.డీ.ఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని కుల సంఘాలకు కేటాయిస్తామని అప్పటి ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చినట్లు ఆయన గుర్తుచేశారు. ఆ హామీ మేరకు కొన్ని సంఘాలు అప్పటికే శిలాఫలకాలు కూడా ఏర్పాటు



చేశాయని తెలిపారు.అయితే ప్రస్తుతం కొంతమంది వ్యక్తులు నకిలీ పత్రాల ఆధారంగా ఇళ్ల నంబర్లు పొంది, 59 జి.ఓ. దుర్వినియోగం చేసి అక్రమ క్రమబద్ధీకరణ పేరుతో నిర్మాణాలు చేపడుతున్నారని ఆయన ఆరోపించారు. “59 జి.ఓ అంతా బోగస్. ఈ వ్యవహారాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించి, అక్రమ నిర్మాణాలను తక్షణమే ఆపి భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకోవాలి. ఆ భూమిని మునుపటిలాగే కుల సంఘాలకు కేటాయించాలని” యాదయ్య డిమాండ్ చేశారు.సామాజిక కార్యకర్తలు కూడా ఈ అక్రమాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రాజకీయ లబ్ధిదారుల సహకారంతో జరుగుతున్న భూ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# అభివృద్ధి దశగా పనుల జాతర

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్ : మేజర్ న్యూస్**

శుక్రవారం తూప్రాన్ మండలంలోని పరిధిలో ఇస్లాపూర్, వెంకటరత్నాపూర్ గ్రామాలలో పనుల జాతర -2025 కార్యక్రమాన్ని డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులతో కలిసి పండుగ వాతావరణంలో కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా ఇస్లాపూర్ గ్రామంలో 03 లక్షల అంచనా వ్యయంతో ఎస్ బి ఎం గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన సామూహిక మరుగుదొడ్ల బ్లాకు ను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం వెంకటరత్నాపూర్ గ్రామంలో92 వేల రూపాయల వ్యయంతో పశువుల పాక నిర్మాణానికి శంకుస్థాపన, 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామపంచాయతీ భావన సముదాయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పంచాయతీ ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పనుల జాతర 2025 ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా, ఫలప్రదంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల జాతర ద్వారా గ్రామాల్లో జరుగుతున్న పథకాల అమలును ప్రజలకు తెలియజేసి, వారి అభిప్రాయాలను సేకరించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రతి మండలంలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతరను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 22న జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో 20.60 కోట్ల వ్యయంతో3,238 పనులు చేపట్టనున్నామని మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓ లు, ఎంపీఓలు భాగస్వాములు కావాలని తెలిపారు. పనుల జాతర 2025 లో భాగంగా ఆగష్టు 22న పంచాయతీ రాజ్ %ద% గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభం, కొత్తగా చేపట్టిన పనులకు భూమి పూజ చేసి మొదలు పెడుతున్నట్లు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి గత సంవత్సరం చేపట్టి పూర్తి అయిన పనులను ప్రారంభించడం, నూతనంగా గుర్తించిన పనులకు భూమి పూజ నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం క్రింద పశువుల పాకలు, అజోల్ల, చెక్ డామ్స్, కంపోస్ట్ పిట్స్, పౌల్ట్రీ షెడ్స్, స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద కమ్యూనిటీ ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్స్ నిర్మాణ పనులకు 492 గ్రామపంచాయతీలలో భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుతెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో ఎక్కువ పని రోజులు చేసిన కుటుంబాలను,గ్రామంలో నిబద్ధతతో పనిచేసిన మల్టీపర్పస్, పారిశుద్య కార్మికులను సన్మానించుకోవడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు కలెక్టర్ గుర్తించిన పనులకు మంజూరు ఉత్తర్వులు జారీ అందించారు. ఈ సమావేశంలో ఇస్లాంపూర్ స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్, ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ ప్రజా ప్రతినిధులు రాజిరెడ్డి, సంబంధిత ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రసాయన ఎరువులకు ధీటుగా నానో యూరియా తో అద్భుత ప్రయోజనాలు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



శుక్రవారం తూప్రాన్ పరిధిలోని వెంకట రత్నాపూర్ గ్రామంలో నానో యూరియా వాడకం వలన అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని స్వయంగా నానో యూరియా గొప్పతనాన్ని వివరిస్తూ కలెక్టర్ స్వయంగా వరి పొలానికి నానో యూరియా పిచికారి చేస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నానో తో పర్యావరణ పరిరక్షణ తోపాటు పోషక విలువల సామర్థ్యం ఎక్కువ ఉంటుందని నేలకు, పంట కు మేలు జరుగుతుందన్నారు రైతుల్లో చైతన్యం రావాలిలి అని వివరించారు పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని... పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని అధికారులు రైతులకు వివరించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ , మండల వ్యవసాయ అధికారి గంగమల్లు ఎమ్మార్వో చంద్రశేఖర్ రెడ్డి,, ఏఈఓ సింధు, జెడ్పిసిఓ ఎల్లయ్య, ఎంపీడీవో సతీష్, ప్రజాప్రతినిధులు మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, విలేజ్ సెక్రెటరీ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

అఖిలపక్ష సంఘాల పిలుపు మేరకు మార్వాడీ గో బ్యాక్ అని శుక్రవారం తెలంగాణలో బంద్ కు పిలుపునివ్వడంతో నిజాంపేట పోలీసులు బిజెపి నాయకులను ముందు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మార్వాడీలకు బిజెపి పార్టీ మద్దతుగా ఉంటుందని భారత దేశంలో హిందువులమంతా కలిసి మెలిసి ఉండాలన్నారు. బిజెపి నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు సిద్ధరామిరెడ్డి,ఉన్నారు.

## ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య..

**రామాయంపేట మేజర్ న్యూస్**

కుటుంబ సమస్యల వల్ల మహిళ మనస్తాపం చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేట మండలం కల్వకుంట గ్రామంలో చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం తాళ్లపల్లి గ్రామానికి చెందిన గంగమణి(50) గత సంవత్సరం క్రితం ఆమె భర్త అంజయ్య, ఆత్మహత్య చేసుకోగా అతనికి 5 లక్షల రైతు బీమా రావడంతో తరచుగా తన కుటుంబ సభ్యులతో గొడవ కావడంతో పెద్దల సమక్షంలోరైతు బీమా డబ్బులను ఇద్దరు కొడుకులు కూతురు పంచుకున్నారు. తండ్రి సంవత్సరికం కు డబ్బులు అడుగు గొడవ పెట్టుకుని బయటకు వెళ్లిపోయి కుటుంబ సమస్యలు భరించలేక శుక్రవారం కల్వకుంట గ్రామ శివారులో గల నాగేశ్వర్ రెడ్డి మామిడి తోటలో చీరతో ఉరి వేసుకుని మరణించడం జరిగింది. మృతురాలు పెద్ద కుమారుడు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ పేర్కొన్నారు.

## దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

జిల్లాలో 18 ఏళ్లలోపు దివ్యాంగ విద్యార్థులకు కృత్రిమ అవయవాలు అందించే చర్యలు తీసుకుంటున్నామని కమ్యూనిటీ మొబిలిజేషన్ అధికారి రాజు అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేట భవిత కేంద్రంలో సమగ్ర శిక్షా అభియాన్ అలిమ్కో ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో టేక్మాల్, అల్లాదుర్గం, రేగోడ్ నాలుగు మండలాల పరిధిలోని 65 దివ్యాంగ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన 40 మంది వివిధ కృత్రిమ అవయవాలు అవసరమని గుర్తించారు. సదరం ధ్రువపత్రాలు కలిగిన వారికి కృత్రిమ అవయవాలు అందించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఎ భవిత కేంద్రాల్లో నిర్ణీత తేదిలలో ఈ శిబిరాలను నిర్వహించి అవయవాలు అవసరమైన వారిని గుర్తిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రతినిధులు శుషా కాంబ్లీ, తుషార్, మండల వైద్యాధికారి షర్ఫొద్దీన్, ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, ఐఈఆరో వెంకటేశం, ఇంఛార్జి తహసీల్దార్ శ్రీనివాస్, అలిమ్కో తదితరులు పాల్గొన్నారు.



## పల్లెదవఖానాను సందర్శించిన జిల్లా వైద్యాధికారి శ్రీరామ్..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. బీపీ షుగర్ పేషెంట్లకు సకాలంలో మందులను అందించాలని డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి కృష్ణ,ఏఎన్ఎం బాలమణి, ఆశా వర్కర్లు బండారి లక్ష్మి,కొమ్మట బాలమణి,తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ సీనియర్ నాయకునికి మాజీ ఎంపీపీ పరమార్శ.....

మద్దూర్/మేజర్ న్యూస్....



మద్దూరు మండలంలో వంగపల్లి గ్రామా మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ మద్దూరు మండల సీనియర్ నాయకులు మాడిశెట్టి ఆంజనేయులు రెవెన్యూ డివిజన్ సాధన కోసం జరిగిన బైక్ ర్యాలీలోప్రమాదవశాత్తు గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడ్డ మాడిశెట్టి ఆంజనేయులు ను శుక్రవారం మద్దూరు మండల తాజా మాజీ ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి పరమార్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ సాధన కోసం పోరాడుతున్న మాడిశెట్టి ఆంజనేయులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జంగిటి కమలాకర్, నాయకులు నల్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన చిలుముల శ్రీనివాస్.

చేర్యాల మేజర్ న్యూస్ ....



చేర్యాల మండల కేంద్రంలో నూతన ఎంపిడిఓ గా చిలుముల శ్రీనివాస్ గారు బాధ్యతలు స్వీకరించారు ఇంతకు ముందు రాయపోల్ మండల ఎంపిఓగా విధులు నిర్వహించి చేర్యాల ఎంపీడీవో గా నేడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు అలాగే మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిదులు ,వివిద పార్టీల నాయకులు,మండల ప్రజలు సహకరించాలని కోరారు .

## గణేష్ గడ్డ సిద్ధి వినాయక బ్రహ్మోత్సవాలు...

పటాన్ చేరు మేజర్ న్యూస్

ఈనెల 27 వ తారీఖు నుండి గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయం వినాయక చవితి , బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ఆహ్వాన పత్రికను, ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని, ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిత్యం పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా, దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, సుధీర్ రెడ్డి వెంకన్న అర్చకులు ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే నేడు

# మల్లన్న సాగర్ లోకి నీళ్లు



తోగుట. మేజర్ న్యూస్.

హరీష్ రావును ఆస్కార్ అవార్డుకు ఎంపిక చేయాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం రోజున తుక్కాపూర్ లోని మల్లన్న సాగర్ లోని నీటిని విడుదల చేసే పంపులను ఆయన పరిశీలించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ హరీష్ రావు నీటిని విడుదల చేస్తున్న విషయాన్ని మూడు నాలుగు రోజుల ముందే అధికారులతో తెలుసుకొని, లేఖలు రాసి నీటిని విడుదల చేయించాను అని చెప్పుకోవడం హాస్యపదంగా ఉందన్నారు,తెరాస ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని, దాని ద్వారా నీరు రావడంలేదని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టు ద్వారానే మల్లన్న సార్ లోకి నీళ్లు వస్తున్నాయని, మల్లన్న సాగర్ రోడ్ 15 టీఎంసీల నీటి నిల్వ ఉందని, ఇంకా 15 టిఎంసిలు నీటిని విడుదల చేసి 30 టీఎంసీల వరకు నీరు నిప్పుతామని, రైతులకు యాసంగి పంటకు సంబంధించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తామన్నారు, దుబ్బాక శాసనసభ్యుడు కొత్త ప్రభాకర్ రెడ్డి కూడవెల్లి వాగులోకి వెళ్లి పూజలు చేస్తున్నారని, పదేళ్ల పాలనలో ఒక చెక్ డ్యాం కూడా నిర్మించలేదని, గతంలో స్వర్గీయులు మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి గారు నిర్మించిన, చెక్ డ్యాం లే అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, తొగుట కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, నాయకులు, కొంగరి నర్సింలు ముదిరాజ్, భూపాల్ రెడ్డి బర్రింకల స్వామి,, గంట రవి, కృష్ణ, ఉప్పలయ్య, వెంకట్, హనుమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, సాయికుమార్ తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రశాంత వాతావరణం లో గణేష్ పండుగ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి ఎస్సై చైతన్య కిరణ్

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్



గణేష్ నవరాత్రులు ఉత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో పండుగను నిర్వహించుకోవాలి అని రాయికోడ్ ఎస్సై చైతన్య కిరణ్ సూచించారు గణేష్ మండపాల నిర్వహకులు పాటించవలసిన నిబంధనలు గురించి ఎస్సై చైతన్య కిరణ్ మాట్లాడుతూ గణేష్ మండ పాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదే ప్రతి ఒక్క మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి నిర్దేశించిన సమయానికి నిమగ్నం పూర్తి చేయాలి గణేష్ మండపాల ప్రజా రక్షణకు ఎమర్జెన్సీ వాహనాలను ట్రాఫిక్ సిబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల అధికారులతో అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి గణేష్ మండపాల నిర్వాహకులు వారి వారి మండపాల కమిటీ వివరాలు మండపాల బాధ్యత వహించే వారి వివరాలు ఫోన్ నెంబర్లు మండపంలో ఏర్పాటు చేయాలి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైకులు గానీ బాక్సులు గాని వినియోగించుకోవాలి డిజే లు ఏర్పాటు చేయకూడదు అలా వ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై చైతన్య కిరణ్ సూచించారు

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత.

సంగారెడ్డిమేజర్ న్యూస్.

సంగారెడ్డి జిల్లా టాస్క్ ఫోర్స్, సంగారెడ్డి స్టేషన్ పోలీసులు సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేసి గంజాయి రవాణాను పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే డీసీ హరికిషన్, ఏపీ ఈఎస్ అధికారి మనేమ్మ ఆదేశాల మేరకు శుక్రవారం గోకుల్ ఫంక్షనల్ ఎదురుగా వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కి చెందిన యజ్జల చిరంజీవి అనే వ్యక్తి ఒడిశా నుండి మహారాష్ట్ర బీడ్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తుండగా పట్టుబడ్డాడు. అతని వద్ద నుంచి 5.402 కిలోల ఎండు గంజాయి, ఒక టాటా విస్టా కారు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని తదుపరి చర్యల కోసం సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించారు. ఈ దాడిలో సీఐ శంకర్, ఎస్సైలు హనుమంతు, అనుదీప్, సతీష్, శ్రీనివాస్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, కానిస్టేబుళ్లు పండరి, అరుణజ్యోతి, సుభాష్, శివ, రాజేష్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బోనాలతో ఊరంతా సందడి...



పటాన్ చేరు మేజర్ న్యూస్

పటాన్ చేరు మండలం రుద్రారం గ్రామంలో, శ్రావణ మాసాన్ని ,పురస్కరించుకొని, అంబేద్కర్ కాలనీలో పోచమ్మ తల్లి బోనాల, పండగ అంగ-రంగ వైభవంగా గ్రామస్తులు నిర్వహించారు. పోచమ్మ తల్లికి నైవేద్యాలు, బోనాలతో మొక్కులు తీర్చుకున్నారు. బోనాల ఉత్సవంలో, ఉత్సాహంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. డప్పు చప్పుళ్ళ మధ్య ,పోతరాజుల విన్యాసాల మధ్య ,యువకులు నృత్యాలు, హోరా హోరీగా పోచమ్మ తల్లి అమ్మవారికి నైవేద్యాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది శ్రీను, కుమార్ , సుధీర్ రెడ్డి, సత్తిరెడ్డి ,లక్ష్మారెడ్డి, సందీప్ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సదుపాయాలతో ఆర్.ఐ., మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లు ప్రారంభం

సంగారెడ్డి మేజర్ న్యూస్.

సంగారెడ్డి జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆర్.ఐ. స్టోర్, మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో స్టోర్లు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రత్యేక దృష్టి సారించి ఆధునిక సదుపాయాలతో మళ్లీ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వీటి ద్వారా సిబ్బందికి అందించే కిట్స్, విధి నిర్వహణలో ఉపయోగించే సామాగ్రి, టెంట్లు, క్రీడా పరికరాలను సురక్షితంగా భద్రపరచవచ్చన్నారు. మోటార్ వెహికల్ స్టోర్ రూమ్‌లను ఆధునికరించడంతో జిల్లాలోని పోలీసు వాహనాలకు కావలసిన విడి భాగాలు అందుబాటులో ఉంటాయని, పూర్తి స్థాయి వర్క్‌షాప్‌గా తీర్చిదిద్దినట్లు ఎస్పీ తెలిపారు. అనుభవజ్ఞులు, నైపుణ్యం గల సిబ్బంది వాహనాలను సకాలంలో మరమ్మతు చేయగలరన్నారు. స్టోర్లు శుభ్రంగా నిర్వహించి, సిబ్బందికి అవసరమైన కిట్ ఆర్టికల్స్ సమయానికి అందేలా చూడాలని, మోటార్ వెహికల్ విడిభాగాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్.ఐలు రామారావు, రాజశేఖర్ రెడ్డి, డానియేల్, శ్రీనివాస్‌రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

### టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**కొండాపూర్, మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో కొత్త అంగన్వాడి భవన నిర్మాణానికి టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 12 లక్షల రూపాయల నిధులు మంజూరవ్వగా, ఆధునిక సౌకర్యాలతో కూడిన అంగన్వాడి భవనాన్ని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పనుల జాతరలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తోంది. అంగన్వాడి కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషణలో కీలకపాత్ర పోషిస్తాయి. అందుకే వీటి అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నాం" అని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నామని, ప్రజలకు వాగ్దానాలు చేస్తే తప్పకుండా నిలబెట్టుకోవడమే తమ కర్తవ్యమని ఆమె స్పష్టం చేశారు. "ప్రజల ఆశలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం" అని పేర్కొన్నారు. శంకుస్థాపన కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్. ఎంపీడీవో సత్తయ్య. ఆర్ఐ రాజు. పంచాయతీ రాజ్ ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎలిజబెత్. ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు. మార్కెట్ కమిటీ చైర్మన్ కుమార్. సొసైటీ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి. మాణిక్ రెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్. ప్రధాన కార్యదర్శి నర్సింలు. మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి. మాజీ సర్పంచ్ వెంకటేశం గౌడ్. ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు. రామారావు దేశ్పాండే .మల్లారెడ్డి. అనిల్. కిషన్ నాయక్. జానయ్య. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం బ్రేకర్ రిపేర్ చర్యలు...

**మేజర్ న్యూస్ గుమ్మడిదల**

గుమ్మడిదల మండల కేంద్రంలోని 132 కెవి సబ్ స్టేషన్ లో , నిరంతర విద్యుత్ కోసం, బ్రేకర్ మరమ్మత్తుల, పర్యవేక్షణ సందర్భంగా, జిన్నారం, సొలక్పల్లి, శివానగర్ సబ్ స్టేషన్లలో విద్యుత్ నిలిపివేయబడును, మధ్యాహ్నం 12:00 గంటల నుండి 3:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని,విద్యుత్ అధికారులు ఏ డీ దుర్గాప్రసాద్, బొంతపల్లి ,జిన్నారం ఏ ఈ లు రవీందర్, వెంకటేశ్వర్లు తెలిపారు. వినియోగదారులు పారిశ్రామికవేత్తలు విద్యుత్ అధికారులకు సహకరించాలని వారు అన్నారు.

## రోగులతో దురుసుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవు

**అందోల్ మేజర్ న్యూస్:**

రోగుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తే ఎంతటివారినైనా చర్యలు తీసుకుంటామని డిసీహెచ్ఎస్ సంగారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని వంద పడకల ఆసుపత్రికి సందర్శించారు. ఇటీవల గర్భిణీ మహిళపై గైనకాలజిస్ట్ తస్లీమా దురుసుగా ప్రవర్తించిన విషయం తెలిసిందే. కాగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సంగారెడ్డి ఆసుపత్రికి వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యం తో పాటు వారి తో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, లేనియెడల ఆరోగ్యశాఖలో డాక్టర్ నుండి కిందిస్థాయి నర్సుల వరకు తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డాక్టర్లు సమయపాలన పాటించాలని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విధులు నిర్వహించాలని అయన సూచించారు. తనకు జోగిపేట ఆసుపత్రి నుండి ఈ మధ్యకాలంలో పదేపదే ఫిర్యాదులు వస్తున్నాయని, ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు తను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించడం జరిగిందన్నారు. ఇటీవల గర్భిణి మహిళాను దురుసుగా ప్రవర్తించిన తస్లీమా పై విచారణకు వచ్చినట్లు ఆయన తెలిపారు.

# నేరాలపై ఉక్కుపాదం.. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేయాలి: ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అధికారులు ఆదేశించారు. నెలవారీ క్రైమ్ రివ్యూ మీటింగ్లో భాగంగా గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన జిల్లా పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. ఎస్పీ మాట్లాడుతూ.. అండర్ఇన్వెస్టిగేషన్లో ఉన్న గ్రేవ్, నాన్గ్రేవ్, మిస్సింగ్, ఎన్బీడబ్ల్యూ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై వేగం పెంచి సకాలంలో దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. పోక్సో, అత్యాచార కేసుల్లో భరోసా సెంటర్ సేవలను వినియోగించి త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని తెలిపారు. ఎన్బీడబ్ల్యూ పెండింగ్ కేసులను చేధించేందుకు సబ్డివిజన్ స్థాయిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్హెచ్ఓలు ప్రతిరోజూ సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని, మహిళా సిబ్బందిపట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఎస్పీ సూచించారు. ప్రజలతో అందుబాటులో ఉండి, గ్రామాలను తరచుగా సందర్శించి, ఆన్లైన్ మోసాలు, ఇతర నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పండగల సందర్భంలో పీస్ కమిటీ, కోఆర్డినేషన్ మీటింగ్లు నిర్వహించి అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గణేష్ చతుర్థి, మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్విక్ రియాక్షన్ టీంలను సిద్ధంగా ఉంచాలని డీఎస్పీలకు ఆదేశించారు. మండపాల్లో లౌడ్స్పీకర్ల వినియోగం పరిమిత సమయంలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. డ్రగ్స్ స్మగ్లర్లపై ఉక్కుపాదం వేస్తామని హెచ్చరించారు. తమ పరిధిలో డ్రగ్ సేలర్లు, మల్టీ లెవెల్ మార్కెటింగ్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. "హ్యాక్ఐ" యాప్ ద్వారా ప్రజలు పోలీస్ సేవలు పొందవచ్చని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురైతే గోల్డెన్ అవర్ లోపు 1930కు కాల్ చేయాలని లేదా సైబర్క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు. సీసీ కెమెరాల ప్రాధాన్యాన్ని వివరించిన ఎస్పీ.. పరిశ్రమలు, పవిత్రస్థలాలు, రోడ్లపై ఉండే కెమెరాలను కమ్యూనిటీ సీసీటీవీలుగా జియోట్యాగ్ చేయాలని ఎస్హెచ్ఓలకు ఆదేశించారు.

## దోమలను నివారిద్దాం

### మున్సిపల్ కమిషనర్ బి కిషన్



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలోని 1వ వార్డ్ గాంధీనగర్ లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా కమిషనర్ కిషన్ ఆధ్వర్యంలో దోమల నివారణ చర్యలను గురువారం రాత్రి చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులతో ఫాగింగ్ చేయించారు. దోమలు వృద్ధి చెందకుండా కాలనీవాసులు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రత ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, మున్సిపల్ సిబ్బంది , మున్సిపల్ కార్మికులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కాలేజ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని భవిత కాలేజ్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ ఘనంగా జరిగింది. విద్యార్థులకు వివిధ రంగాల్లో ప్రతిభా పాటవాలను పరీక్షించి వారిని అన్ని రంగాల్లో నిష్ణాతులను చేయడానికి ఈ స్పోర్ట్స్ మీట్ ఉపయోగపడుతుందని కళాశాల ప్రిన్సిపల్ బాలరాజ్ తెలిపారు అలాగే శనివారం స్థానిక %చీ% గార్డెన్ లో ఫ్రెషర్స్ పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో మన్సూర్ అబ్దుల్ గని సంగమేష్ శ్రీనివాస్ గౌడ్ మహేష్ ముజీబ్ కాసిం లకు స్పోర్ట్స్ మీట్ విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన వారిని ప్రిన్సిపల్ బాలరాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## పనుల జాతర-వెంకటాపూర్ లో భూమి పూజ

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



శుక్రవారం సదాశివపేట మండలం వెంకటాపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు బర్రెల షెడ్డు భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిటిసి ఒగ్గు శ్రీనివాస్ , గ్రామ స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ ఎమ్మార్వో బాలరాజ్ గ్రామ కార్యదర్శి ఇమ్రాన్ , ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశంగా,జి నరేందర్, డి నర్సింలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## ఈత మొక్కలను నాటిన ఎంపీడీవో సత్తయ్య

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలోని చేర్ల గోపులారం గ్రామ శివారులో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఉపాధి హామీ పనుల క్రమంలో పోతురాజు రాజు గౌడ్ పొలంలో ఈత మొక్కల నాటారు . ఈ సందర్భంగా ఎంపీడీవో సత్తయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రమీల మాట్లాడుతూ %-% పనుల జాతరలో భాగంగా చెట్ల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఉపాధి హామీ కింద 100 రోజులు పూర్తి చేసిన కార్మికులను సత్కరించడం జరిగిందని వారు అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో చెట్ల పెంపకం, ఉపాధి హామీ పనులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని స్పష్టం చేశారు.

